**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 06 నవంబర్, 2019.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఇసుక విధానం మార్చాలి. అంతవరకు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్రంలో ఇసుక సమస్య తీవ్రంగా వున్నది. 30 లక్షల మంది ఉపాధి లేక నిర్మాణ రంగ కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కుటుంబాన్ని పోషించలేక, పస్తులతో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది తీవ్ర పరిణామం. పేద, మధ్యతరగతి వారు గృహ నిర్మాణాలకు ఇసుక దొరక్క, దొరికినా అధిక ధరపెట్టి కొనుక్కోలేక నానా అవస్థలు పడుతున్నారు. నిర్మాణ పనులు వాయిదా వేసుకొంటున్నారు. ఈ సమస్యలపై మంత్రులు, బాధ్యులు చేస్తున్న ప్రకటనలు సమస్య తీవ్రతను గుర్తించినట్లుగా లేవు. కొందరు అవహేళనగా మాట్లాడడం అభ్యంతరకరం.

ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన దిగువ చర్యలు తీసుకొని సమస్య పరిష్కారానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**(1)** ప్రజలకు ఇబ్బంది లేని పద్ధతిలో కొత్త ఇసుక విధానం రూపొందించాలి. అందుకోసం రాజకీయ పార్టీలు, కార్మిక యూనియన్లు, బిల్డర్లు, తత్సంబంధిత స్టేక్ హోల్డర్స్‌తో వెంటనే సమావేశం జరపాలి.

**(2)** అప్పటి వరకు ఇసుక ఉచితంగా ఇవ్వాలి.

**(3)** ఉపాధి కోల్పోయిన నిర్మాణ రంగ కార్మికులకు నెలకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇవ్వాలి.

**(4)** చనిపోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు సహాయం, కుటుంబీకులకు ప్రభుత్వ ఉద్యోగం, గృహ వసతి కల్పించాలి. పిల్లలకు విద్యాభ్యాసానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి